www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 242 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 21 బుధవారం,నవంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 242 | Rangareddy | Editor : Yela.Purushotham | 21 Friday,November,2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## చైతన్యపురి డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కృషి




ఎల్బినగర్, నవంబర్ 20, (నగర నిజం): చైతన్యపురి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఉన్న మౌలిక వసతుల సమస్యలు, వ్యక్తిగత ఇబ్బందులు, అలాగే ఆహ్వాన పత్రాల పంపిణీకి సంబంధించిన అంశాలపై గురువారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, డివిజన్ నాయకులు మరియు స్థానికుల బృందం కలిసి భేటీ అయింది. ప్రజలు చెప్పిన ప్రతీ సమస్యను ఎమ్మెల్యే శ్రద్ధగా విని, సంబంధిత శాఖాధికారులకు వెంటనే సూచనలు ఇచ్చి పరిష్కార దిశగా ముందుకు తీసుకెళ్లారు. కాలనీల్లో రోడ్ల మరమ్మత్తులు, డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాలతో పాటు మౌలిక సమస్యలు, కొందరి వ్యక్తిగత ప్రభుత్వ సంబంధిత ఫైళ్ళపై కూడా ఎమ్మెల్యే ప్రత్యక్షంగా స్పందించారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించే సంకల్పంతో పనిచేస్తున్న సుధీర్ రెడ్డి స్పందనకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీకి శుభాకాంక్షలు దేవకి వాసుదేవ రావు



ఖమ్మం: (నగర నిజం బ్యూరో) నవంబర్ 20,ఖమ్మం : ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో దిగుమతి శాఖ ఈసీ మెంబర్‌గా ఎన్నికైన జంగిలి రమణ ను బిజెపి రాష్ట్ర కోశాధికారి శ్రీ దేవకి వాసుదేవ రావు నివాసానికి వెళ్లి వారిని ఆత్మీయంగా కలిశారు . ఈ సందర్భంలో దేవకి వాసుదేవ రావు రమణని శాలువాతో సత్కరించి , ఎన్నికల్లో విజయం సాధించినందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా వాసుదేవ రావు మాట్లాడుతూ.. కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శి మరియు ఇతర సభ్యులకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు . ఖమ్మం వ్యాపార వర్గం కోసం ఎన్నికైన నూతన కార్యవర్గం దృఢ సంకల్పంతో చాంబర్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి . ఐక్యతే బలమే %-% అభివృద్ధికి మంత్రం అన్నట్లుగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా , వాణిజ్య వర్గం సమిష్టి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు . కొత్త కమిటీ సభ్యులు ఆధునిక సాంకేతికతను వినియోగించి , ఎంఎస్ఎంఈ లు మరియు వ్యాపారులకు అవసరమైన మార్గదర్శకత్వం , వర్క్‌షాప్‌లు , సలహా సేవలను అందించడం ద్వారా వ్యాపార వర్గాన్ని బలపరచాలి అని సూచించారు . చాంబర్ – వ్యాపార వర్గానికి వేదికవాణిజ్య సమస్యలు , అభివృద్ధి ప్రణాళికలు , పెట్టుబడుల అవకాశాలను సమన్వయపరిచే వేదికగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎప్పుడూ కీలక పాత్ర పోషించిందని , కొత్త కమిటీ ఈ బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తించాలి అని ఆయన అభిప్రాయపడ్డారు . వాణిజ్యవర్గ ఐక్యత , నిబద్ధత మరియు సామర్థ్యం మాత్రమే అభివృద్ధికి దారి చూపుతాయని అన్నారు . నూతన కమిటీకి వారు చేసినసూచనలు ఛాంబర్ భవనాన్ని ఆధునీకీకరించి , సభ్యులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలి . పరిశోధన విభాగాన్ని ఏర్పాటు చేసి , వ్యాపార అవగాహన , మార్కెట్ విశ్లేషణలను అందించాలి . యువ వ్యాపారులకు మార్గదర్శనం , ఎంఎస్ఎంఈ లకు సంబంధించిన ప్రభుత్వ పథకాల సదుపాయం వంటి కార్యక్రమాలను కొనసాగించడం అత్యంత ముఖ్యం వారు అభిప్రాయపడ్డారు . కొత్త కమిటీ శాంతి , ఐక్యత , వినియోగదారుల సేవ మరియు వ్యాపార అవకాశాలను పెంపొందిస్తూ , ఖమ్మం వ్యాపార వర్గానికి శక్తివంతమైన ముందడుగు వేస్తుందని విశ్వసిస్తున్నాం అని వారు అన్నారు .

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన ఆటోపై కేసు నమోదు

**సురక్షిత ప్రయాణం ప్రతి బిడ్డ హక్కుబీ దాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత.**
**రూలర్ ఎస్ ఐ : జెలెందర్ రెడ్డి**
**ట్రాఫిక్ ఎస్ఐ: సురేందర్**



**వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్-20 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) గురువారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి రూరల్ పోలీసుల నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఓ ఆటోలో సామర్థ్యానికి మించి 18 మంది రాక్ వుడ్ స్కూల్ పిల్లలను ప్రమాదకరంగా తీసుకెళ్తున్న ఆటోను రూరల్ ఎస్సై మరియు ట్రాఫిక్ ఎస్సై లు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, వాహనంపై కేసు నమోదుచేసి ఆర్టీవో విభాగానికి అప్పగించారు.వనపర్తి పోలీసులు ప్రజలకు పాఠశాల విద్యార్థులను తరలించే ప్రతి డ్రైవర్, వాహన యజమాని తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలి. ఆటోలు లేదా ఇతర వాహనాల్లో సామర్థ్యానికి మించి పిల్లలను ఎక్కించడం చట్టవిరుద్ధమే కాకుండా వారి ప్రాణాలకు ముప్పు కలిగించే ప్రమాదకర చర్య. పిల్లల భవిష్యత్తు వారి తల్లిదండ్రులకే కాదుసమాజానికీ అమూల్యం. అందుకే తల్లిదండ్రులు, పాఠశాల నిర్వాహకులు తమ పిల్లలు ఎక్కడి వాహనాల్లో వెళ్తున్నారు, ఎలా తీసుకెళ్తున్నారు అన్న విషయంపై అప్రమత్తంగా ఉండాలి. రవాణా నిబంధనలు ఉల్లంఘించే ఎవరిపైనా కఠిన చర్యలు తప్పవని విద్యార్థుల భద్రతను ప్రమాదంలో పడేసే ఇటువంటి నిర్లక్ష్యంపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదనివనపర్తి పోలీసులు స్పష్టం చేశారు.**

# నగరనిజం

# జిల్లా అనుబంధం

## రామయ్యపల్లి గ్రామ శివారులో రాత్రి సమయంలో సేఫ్ ఎక్స్‌ప్రెస్ గోడౌన్‌లో ప్లాస్టిక్ వ్యర్థాల దహనం

**గ్రామస్థులకు తీవ్ర ఆరోగ్య సమస్యలు - చర్యలు తీసుకోవాలంటూ ప్రజాసంఘాల డిమాండ్**



మెదక్ బ్యూరో : నగర నిజం : మనోహరాబాద్ మండల పరిధిలోని రామయ్యపల్లి గ్రామ శివారులో ఉన్న సేఫ్ ఎక్స్‌ప్రెస్ పరిశ్రమలో రాత్రివేళల్లో భారీ ఎత్తున ప్లాస్టిక్ వ్యర్థాలను దహనం చేస్తుండడంతో గ్రామస్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో గాల్లో వ్యాపిస్తున్న విష వాయువుల వలన చిన్నపిల్లల నుండి అభ్యుదయుల వరకు పలువురు శ్వాస సంబంధిత సమస్యలు, చర్మ రోగాలు, దీర్ఘకాలిక అనారోగ్యాలకు గురవుతున్నట్లు గ్రామస్తులు మీడియాతో వెల్లడించారు.గ్రామ పరిసరాల్లో పలు కంపెనీల నుండి వెలువడుతున్న వ్యర్థాలు, పొగ, హానికర వాయువులు ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని వారి ఆవేదన. రాత్రి వేళల్లో గోప్యంగా వ్యర్థాలను దహనం చేస్తున్న గోడౌన్‌పై అధికారులు ధీమాగా చూడకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.ఇందుకు తోడు, గతంలో గ్రామ వైకుంఠధామంలో ఉన్న సుమారు 500 సమాధులపైకి పరిశ్రమకు సంబంధించిన వ్యర్థ జలాలు చేరి అవి దెబ్బతిన్న ఘటన కూడా స్థానికులు గుర్తు చేశారు. వైకుంఠధామం ధ్వంసానికి కారణమైన సేఫ్ ఎక్స్‌ప్రెస్ గోడౌన్‌పై ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.త్వరలోనే ఈ సమస్యను మంత్రికి, కలెక్టర్‌కి వినతిపత్రం రూపంలో అందజేస్తామని ప్రజా సంఘాలు వెల్లడించాయి.

## శాంతి భద్రతల పరిరక్షణలో రాజి లేకుండా పనిచేయాలి

**రోడ్డు ప్రమాదాల నివారణ- అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలి**
**వ్యవస్థీకృత నేరాలపై దృష్టి సారించాలి**
**తెలంగాణ రాష్ట్ర డీజీపీ :శివదర్ రెడ్డి, ఐపీఎస్.**
**డిజిపి కి వివరాలు అందించిన జిల్లా ఎస్పీ రావుల గిరిదర్ ఐపీఎస్**




వనపర్తి: నగర నిజం నవంబర్ 20:(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిజిపి పోలీసు అధికారులకు సూచించారు.గురువారం నాడు డిజిపి కార్యాలయం నుండి పోలీసు ఉన్నతాధికారులు, పోలీసుకమిషనర్లు, జిల్లా ఎస్పీలతో దృశ్య సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వనపర్తి జిల్లాలో కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను డిజిపికి జిల్లా ఎస్పీ, రావుల గిరిధర్, ఐపీఎస్. వివరించారు.ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ... ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసుశాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళ్లడం ద్వారా తెలంగాణ పోలీసుల గౌరవం మరింత ఇనుమడించేలా పని చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసి టీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అన్ని జిల్లాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. నేరం చేసే వాడికి శిక్ష పడాలి, నేరం చేయని వారికి రక్షణగా ఉండాలనే లక్ష్యంతో సాంకేతికపరమైన సంస్కరణలు తీసుకురావాలని, తద్వారా మంచి ఫలితాలు, సమర్ధ సేవలు ప్రజలకు అందాలన్న సంకల్పం పోలీసుశాఖ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. పోక్సో కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం, అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీసుశాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అమలుపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులకు డిజిపి ఆదేశించారు.ఈ సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ,వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, జిల్లా పోలీస్ కార్యాలయం ఏవో, సునందన, వనపర్తి సీఐ,కృష్ణయ్య, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్, సిఐ, నరేష్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, డిసిఆర్బి ఎస్సై , తిరుపతి రెడ్డి, డీసీఆర్బీ కానిస్టేబుల్ ఈశ్వర్, ఐటీ కోరు సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము ఆధ్వరంలో 26వ రోజు నిత్యాఅన్నదానం

## అన్నదాత ప్రభులు ,పడిపూజ, వై. నిర్మల గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు

మన్సూరాబాద్ ,నవంబర్ 20, (నగరనిజం) : మన్సూరాబాద్, సహారా రోడ్ లోని శ్రీ మహా గణపతి,సుబ్రహ్మణ్య, లలితా కామేశ్వర స్వామి, శ్రీ దాసాంజనేయ, నవగ్రహ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము సౌజన్యంతో నిత్యా ఆన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఆధ్వర్యంలో సుమారుగా 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... నిత్యాన్నదానం కి సహకరించిన అన్నదాత ప్రభులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.

# అన్నదానం మహాదానం - ఎన్ సీ రాజమౌళి


**కొమరవెల్లి సుధాకర్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం**




గజ్వేల్ ప్రజ్ఞాపూర్, నవంబర్, 20,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద గురువారం అమావాస్య అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త కొమరవెల్లి సుధాకర్ రమాదేవి దంపతులు వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరి సత్యనారాయణ,డాక్టర్ లింగం, మాజీ జడ్పీటీసీ రామచంద్రం,బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షుడు బెండే మధు, మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని ప్రతి అమావాస్య రోజున అన్నదానం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా కీర్తి శేషులు కొమరవెల్లి పెంటయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కొమరవెల్లి సుధాకర్ రమాదేవి దంపతులు వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అమావాస్య రోజున అన్నదానం నిర్వహిస్తే పితృదేవతలకి మోక్షం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధి బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, కైలాస ప్రభాకర్, అయిత సత్యనారాయణ, కొమరవెల్లి సుధాకర్,కొత్త శ్యామ్ సుందర్, దొంతుల సత్యనారాయణ,కాశీనాథ్, అత్తేల్లి రాజేశం,రుక్మయ్య, ఉప్పల మధు,కైలాస ప్రశాంత్,ఉమేష్, కొమరవెల్లి శంకరయ్య, సిద్ధి రామచంద్రం, నేతి సంతోష్,సిద్ధేశ్వర, ఉప్పల చంద్ర శేఖర్, గందే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పాతకుంట కట్ట మైసమ్మ అమ్మవారి కృప తాండూర్ ప్రజల అందరిపై ఉండాలని

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ చైర్మన్ విఠల్ నాయక్**

నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 20:పాత కుంట కట్ట మైసమ్మ అమ్మవారి కృప తాండూర్ ప్రజలందరిపై ఉండాలని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ చైర్మన్ విఠల్ నాయక్ లు అన్నారు. గురువారం కార్తీక మాసం అమావాస్య ముగింపు సందర్భంగా అమ్మవారి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ చైర్మన్ విఠల్ నాయక్, మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల బాల్ రెడ్డిలు దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాతకుంట కట్ట మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరికి ఉండాలని వేడుకున్నారు. అమ్మవారి భక్తుడు ప్రకాష్ మూడు సంవత్సరాలుగా అన్నదానం నిర్వహించడం అభినంద నీయమన్నారు. మరోవైపు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో చైర్మన్ బాల్ రెడ్డి, నీరజారెడ్డిలవివాహాదినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారికి పలువురు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాసరెడ్డి



కుకునూరుపల్లి మండలం, నవంబర్ ,20,(నగర నిజం): మేదినిపూర్ గ్రామంలో తయారైన ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇల్లు కట్టుకోవడం జరిగింది. వారి కోరిక మేరకు గృహప్రవేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాలు నిరుపేదలకు అందించే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని వారి సొంతింటి కల నెరవేరిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంప్రసాద్, కొనయిపల్లి మాజీ సర్పంచ్ రుషి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాగం వెంకట్ ,పాల్గొనడం జరిగింది.

# గజ్వేల్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, నవంబర్, 20(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని పురాతన దేవాలయం సీతారామ ఉమామహేశ్వరాలయంలో గజ్వేల్ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం ఎన్నికలు అట్టహాసంగా నిర్వహించారు ఈ ఎన్నికలలో గౌరవ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, అధ్యక్ష, ఉపాధ్యక్ష, ట్రెజరర్, కార్యదర్శి, సహాయ కార్యదర్శి పదవులకు సీనియర్ ఫోటోగ్రాఫర్లు సహకారంతో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి బొల్లిబుత్తుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బాకి శ్రీనివాస్ ఉపాధ్యక్ష పదవికి డబ్బేట సురేష్, క్యాషియర్ పదవికి అల్వాల యాదగిరి, సహాయ కార్యదర్శి బండారు మహేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బొల్లిబోత్తుల నాగరాజు మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఏకగ్రీవం చేసి ఈ పదవులు అప్పగించినందుకు సీనియర్ ఫోటోగ్రాఫర్లకు, తోటి ఫోటోగ్రాఫర్లైన మిత్రులకు అభినందనలు తెలిపారు. మా విధి నిర్వహణలో ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమన్యాయం చేస్తామని ప్రమాణస్వీకారం చేస్తున్నామని తెలిపారు. అలాగే ఎన్నికలు సజావుగా సాగడానికి సహాయపడిన తోటి మిత్రులకు రుణపడి ఉంటామని తెలిపారు.

# యాలాల పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఎస్పీ నర్సింగ్ యాదయ్య



నగరనిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 20ం:వికారాబాద్ జిల్లా తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య , యాలాల పోలీస్ స్టేషన్ ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ పోలీస్ స్టేషన్ లోరికార్డులను పరిశీలించారు. కేసుల నమోదు తదితర విషయాలను ఎస్ఐ విఠల్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ లోని రికార్డులు, కేసుల వివరాలు, రిజిస్టర్లను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది విధులు, దర్యాప్తు పద్ధతులు, నేరాల నివారణ చర్యలపై పలు సూచనలు చేశారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. సీసీ కెమెరాల అవశ్యకత గురించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. రాబోయే ఎన్నికల విధులు, వాహన తనిఖీలు చేపట్టాలని అన్నారు. ఎదైనా అసాంఘీక కార్యకలాపాలు జరిగితే..డయల్ 100కు ఫోన్లు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని భరోసా కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్,బీజేపీ కలిసి కేటీఆర్పై కుట్ర

**ఎన్ని కేసులు పెట్టిన భయపడే ప్రసక్తే లేదు స్థానిక ఎన్నికల్లో తగ్గిన బుద్ధి చెప్పడం ఖాయం**


**బిఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గం ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు**



గద్వాల జిల్లా: నగర నిజం నవంబర్ 20 గురువారం నాడు కేటీఆర్ పై ఏసీబీ విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వడం పై స్పందించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ప్రజల తరపున ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను అక్రమ కేసులతో కట్టడి చేయాలని చూడడం మూర?త్వమే అని గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ధ్వజమెత్తారు. కేటీఆర్ పై ఏసీబీ విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వడంపై స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఫార్ములా ఈ రేసు అంశంలో రేవంత్ రెడ్డి సర్కారు మరోసారి డ్రామాలు మొదలుపెట్టింది అని ధ్వజమెత్తారు. ఇప్పటికే రెండు మూడు సార్లు కేటీఆర్ను ఏసీబీ విచారించింది. ఇప్పుడు కొత్తగా మరోసారి విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వడం ఏంటీ.? అని నిలదీశారు. ఇదంతా కేవలం మీడియాలో ప్రచారం కోసం,డైవర్షన్ డ్రామా మాత్రమేనని అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని పెంచిన కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని అన్నారు..కాంగ్రెస్,బీజేపీలు కలిసి కేటీఆర్పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు...రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మరోసారి ప్రజల దృష్టిని మళ్లించే యత్నం ఇది అని ఆయన పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేసుతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కేటీఆర్పై బురద జల్లేందుకు చేస్తున్న కుటిల ప్రయోగం స్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు. మీ అక్రమ కేసులకు బీఆర్ఎస్ భయపడదు అని,న్యాయపరంగా,చట్టపరంగా ఎదుర్కొంటాం అని పేర్కొన్నారు.

# గట్టుప్పల శివాలయంలో వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ





గట్టుప్పల, నవంబర్ 20, (నగర నిజం): గట్టుప్పల మండల కేంద్రంలోని శివాలయ దేవస్థానంలో అయ్యప్ప స్వామీ సేవా సమితి సభ్యులు గంజి గణేష్, పగడాల రాజు, బోయపల్లి వెంకటేష్, గంజి పెద్దులు, చెరుపెల్లి వెంకటేశం, చెరుపెల్లి రాము గురు స్వాముల ఆధ్వర్యంలో మహపడి పూజ అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గణపతి, గౌరి, లక్ష్మి, సుబ్రహ్మణ్య స్వాముల అభిషేకాలు మరియు మహపడి పూజను బ్రహ్మ శ్రీ మాడా వెంకటరమణ శర్మ, మాన్యశ్రీ వెంకటరమణ రావు (తాంత్రి), శ్రీ రమణ ప్రసాద్ సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కంచుకట్ల సంపత్, కాంగ్రెస్ మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం, ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డా. భాస్కర్, కాంగ్రెస్ యువనేత దోర్నాల భరద్వాజ్, నీల లింగస్వామి, ఇ ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ ఇరుగుదిండ్ల అశోక్ పాల్గొన్నారు. అనంతరం పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో గంజి గణేష్, బోయపల్లి వెంకటేష్, గంజి పెద్దులు, చెరుపల్లి వెంకటేశం, పగడాల రాజు, చెరుపల్లి రాము, దోర్నాల రమేష్, చిలువేరు నాగరాజు, నామని సుధాకర్, కుకుడాల శ్రీధర్, చింతకాయల రాజు, చింతకాయల చింటు, చెరుపల్లి దిలీప్, వట్టికోటి నరేష్, వావిళ్ళ కుమార్, కుకుడాల వినోద్, వరికుప్పల శేఖర్, పున్న చంద్రశేఖర్, బండారు వంశీ, చిలువేరు రాజేష్, ఏలే వెంకటేష్, కొరముట్ల వేమయ్య, మసనం గణేష్, వావిళ్ళ నాగరాజు, మసనం శివశంకర్, పున్న మహేష్, నామని హరినాథ్, పులిపాటి వినయ్, బోయపల్లి సాయికుమార్, బోడ శంకర్, ఓర్సు రాజు, కురుమతి నరసింహ, పగిళ్ల చంటి, ఏర్పుల హరీష్, దుబ్బాక వెంకటేష్, బరిగెల సతీష్, చెరిపల్లి ప్రదీప్, చేపూరి నరేష్, నామని సాయికుమార్, బొల్లెపల్లి శివ, మెరుగు యాదగిరి, సంగెపు శీను, ఏరుకొండ శ్రీ శైలం తదితరులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. భక్తి, సేవ, సంప్రదాయం సమన్వయంగా జరిగిన ఈ మహపడి పూజతో గట్టుప్పల ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడింది.

# రైతు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ఇబ్బందులు కల్పించకుండా కొనుగోలు చేయాలి

**వడ్లు 17 శాతం తేమ ఉంటే సరిపోతుంది వెంటనే కొనుగోలు చేయాలి**

**కొనుగోలు కేంద్రంలో రైతు నుండి వడ్లు కొన్న వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు రసీదు ఇవ్వాలి**

**ఇందిరా మహిళా శక్తి చీరను 18 సంవత్సరాలు దాటిన ప్రతి పేద మహిళకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలి**

**సమీక్ష సమావేశంలో ఆదేశించిన రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు- ఎమ్మెల్యే మేఘారెడ్డి -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**







వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 20(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) గురువారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి ఎమ్మెల్యే కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఇబ్బందులు కల్పించకుండా కొనుగోలు చేసి డబ్బులు త్వరగా అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం నాడు వనపర్తి జిల్లా ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో వారు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి వరి కొనుగోలు పై ఐ.కే.పి., సహకార సంఘం కొనుగోలు కేంద్రాల యజమానులు, రైస్ మిల్లర్లు, ఎపియం లతో సమీక్ష నిర్వహించారు రైతులు వడ్లు కొనుగోలు కేంద్రానికి వడ్లు తెచ్చినప్పుడు 17 శాతం తేమ శాతం , తాలు, మట్టి లేకుండా చూసుకొని తూకం చేసి అక్కడే రైతుకు రషీదు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అలా జరగడం లేదని, రైతులు రైస్ మిల్లు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు రైతు నుండి వడ్లు కొన్న వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు రసీదు ఇవ్వాలనీ, ట్యాబ్ ఎంట్రీ చేయకుండా వడ్లు లారీ ఎక్కించవద్దని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు రానున్న దాదాపు 3.50 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను తరలించడానికి 350 లారీలు అవసరం అవుతాయి, కానీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు పూర్తి స్థాయిలో లారీలు పెట్టకపోవడం వల్ల, రైస్ మిల్లులో వడ్లు సకాలంలో దించుకోకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు సంచి పైన 2 శాతం, తేమ పైన మరో రెండు శాతం అదనంగా తూకం తీసుకుంటున్న మిల్లర్లు మిల్లుకు వచ్చిన ధాన్యం నుండి ఒక్క కిలో కూడా తరుగు తీయడానికి వీలు లేదని హెచ్చరించారు ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక ప్రభుత్వ అధికారిని నియమించాలని, అదేవిధంగా కొనుగోలు కేంద్రానికి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సమస్య ఎక్కడ వచ్చిన తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు వనపర్తి జిల్లాలో 2020-21 నుండి మిల్లర్లు దాదాపు 400 కోట్ల రూపాయల ధాన్యం ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉందని, వాటిని వెంటనే అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను సూచించారు. ధాన్యం ఇవ్వని మిల్లుల పై రెవెన్యూ రికవరి యాక్టు ప్రయోగించాలని సూచించారుమిల్లర్లు తమ సూపర్వైజర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకే వెళ్లి తేమ శాతం చూసుకోవాలని, రైతులకు తేమ పేరుతో ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు వనపర్తి జిల్లాలో వానకాలం వరి ధాన్యం దాదాపు 4.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యిందని, అందులో నుంచి దాదాపు 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలో మొత్తం 396 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేసి ఇప్పటి వరకు 330 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు కొల్లాపూర్ ప్రాంతంలో వరి కోతలు ఆలస్యంగా ప్రారంభంచినందున మిగిలిన కొనుగోలు కేంద్రాలు త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.ఇప్పటి వరకు 33 వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని ఇందులో ఇప్పటివరకు 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ట్యాబ్ లో ఎంట్రీ చేసినట్లు తెలిపారు ఆయనవనపర్తి జిల్లాలో మొత్తం 173 రైస్ మిల్లులు ఉండగా ఈ సంవత్సరం 81 మిల్లులకు ధాన్యం కేటాయించేందుకు అనుమతించడం జరిగిందన్నారు. మిగిలిన మిల్లులు సకాలంలో ధాన్యం అప్పగించనందున ధాన్యం కేటాయించడంలేదని, 39 మిల్లులపై కేసులు సైతం నమోదు చేసినట్లు కలెక్టర్ మంత్రి దృష్టికి తెచ్చారు మిల్లుకు ధాన్యం కేటాయించాలంటే ముందుగా కనీసం 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వాల్సి ఉంటుందని కానీ ఇప్పటివరకు కేవలం 46 మిల్లులు మాత్రమే బ్యాంకు గ్యారంటీ ఇచ్చినట్లు చెప్పారు.స్పందించిన స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మిగతా రాష్ట్రాల్లో మిల్లర్లు వంద శాతం బ్యాంకు గ్యారంటీ ఇస్తున్నారని, ఇక్కడ కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వడానికి ఇబ్బందులు ఏమున్నాయని మిల్లర్లను ప్రశ్నించారు వెంటనే మిల్లర్లు అందరూ బ్యాంక్ గ్యారంటీ ఇచ్చి ధాన్యం దించుకోవాలి, ఇతర జిల్లాకు ధాన్యం వెళ్లకుండా చూడాలని సూచించారు అదేవిధంగా జిల్లాలో కొనుగోలు చేసిన దొడ్డు వడ్లు వారం రోజుల నుంచి కొనుగోలు కేంద్రం నుండి తరలించడం లేదని రైతులు తన దృష్టికి తెచ్చారని, కొనుగోలు చేసిన దొడ్డు వడ్లు యుద్ధప్రాతిపదికన మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందిరమ్మ చీరలను 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి పేద మహిళకు అందించాలి ఇందిరా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రజా ప్రభుత్వం 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి పేద మహిళకు ఒక ఇందిరమ్మ చీరను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, మండలాల వారిగా షెడ్యూలు చేసుకొని ప్రజా ప్రతినిధులను భాగస్వాములు చేస్తూ చీరల పంపిణీ కార్యక్రమం సజావుగా పూర్తి చేయాలని సూచించారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, శంకర్ నాయక్, జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ఎపీఎంలు, ఎఈఓ లు, తదితరులు పాల్గొన్నారు

# నల్గొండలో బీజేపీ శక్తి ప్రదర్శన స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక సమావేశం





హైదరాబాద్, నవంబర్ 20, (నగర నిజం): నల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణుల్ని ఏకతాటిపైకి తీసుకురావడానికి ఒక ప్రధాన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషీ ముఖ్య అతిథిగా హాజరై, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం అవసరమైన వ్యూహాలు, బూత్ మేనేజ్‌మెంట్, ప్రజల అనుసంధానం వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా ఎన్నికల ప్రభారి, మాజీ ఎంపీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పాల్గొని జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతం, గ్రామం నుంచి బూత్ స్థాయి వరకు అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి బూత్‌ను బీజేపీ ఆధిపత్యంగా మార్చేలా కార్యకర్తలు కట్టుదిట్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ, ప్రతి బూత్‌లో ఓటర్లను చేరుకునే ప్రత్యేక కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యలను గుర్తించి పార్టీ వేదికగా పరిష్కారానికి కృషి, గ్రామం నుంచి జిల్లా వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు ఏకమై అంకితభావంతో పనిచేస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ స్పష్టమైన ఆధిక్యం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ మాట్లాడుతూ, గత 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిజాయతీగా ప్రజలకు చేరవేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని తెలిపారు. ప్రజలకు బీజేపీ ప్రభుత్వ పనితీరును సమగ్రంగా వివరించడం ద్వారా విజయం సాధ్యం అవుతుందని అన్నారు. సమావేశం ముగింపు సందర్భంగా మండల మరియు బూత్ స్థాయిల్లో ప్రత్యేక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ టీ. వీరేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, జిల్లా ప్రధాన నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో... ఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలు

**ఆటపాటలతో ఆడిపాడిన విద్యార్థులు, టీచర్లు**

**ఉపాధ్యాయులకు ఘన సన్మానం**




















నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 20 : వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని సాయిపూర్ రోడ్డు మార్గంలో ఉన్నశ్రీ కృష్ణవేణీ టాలెంట్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగాగురువారం తాండూరు పట్టణంలోని తులసీ గార్డెన్‌లో ఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా విద్యార్థులు పలు ఉపన్యాసాలు ఇచ్చి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి, కరస్పాండెంట్ పట్లోళ్ల సర్వోత్తమ్ రెడ్డి, డైరెక్టర్ జయవర్దన్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంతో పాటు సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తూ కృషి చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఎస్కేటిఎస్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిజామాబాద్ రమేష్, ఉపాధ్యాయులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, సునిత, అనిల్, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల నిర్లక్ష్యం,కుల దురహంకారం వల్లే రాజశేఖర్ హత్య

**కులాంతర వివాహ రక్షణ చట్టం తేవాల్సిందే..**

**మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**

**కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్..**




నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 20:మొయినాబాద్,షాద్ నగర్ పోలీసుల నిర్లక్ష్యం, కులోన్మాదులుగా వ్యవహరించిన కొందరు వ్యక్తులు అత్యంత అమానవీయ క్రూరత్వానికి దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ హత్య జరిగిందనీ, తక్షణమే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని నిందితులను కటినంగా శిక్షించాలని అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని డాక్టర్ బిర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎర్ర రాజశేఖర్ కులదురహంకార హత్యను ఖండిస్తూ కేవీపీఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాస్, మాట్లాడుతూ దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడి అత్యంత దారుణంగా సజీవదహనం చేయడం ఘోరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజుల క్రితమే ఈ కేసు వ్యవహారం పోలీసులు దృష్టిలో ఉన్నప్పటికీ బాధితుడి కుటుంబాన్నే మోయినాబాద్,షాద్నగర్ పోలీసులు బాధితులను బెదిరించడం,పెళ్లికి నిరాకరించడం జరిగిందన్నారు.వెంకటేష్(అమ్మాయి తండ్రి) మృతుడి ఇంటికి వెళ్లి రాజశేఖర్ ను బయటికి తీసుకు వెళ్లినప్పుడే అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని, అయినప్పటికీ విచారణలో నిర్లక్ష్యం చేయడం వల్ల రాజశేఖర్ మరణించాడని పేర్కొన్నారు. తమ్ముడు ప్రేమకు సంబంధించి అన్నను ఒకవైపు పోలీసులు వేధించడం, మరోవైపు యువతి తండ్రి హత్యకు పాల్పడడం అత్యంత దారుణం అన్నారు. రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆసిఫాబాద్లో శ్రావణి హత్య కూడా జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికి 142 కుల దురహంకార హత్యలు జరిగాయని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రి గానిఈ వ్యవహారంపై స్పందించకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా దీనిపై శాసనసభలో చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.రాజశేఖర్ కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని అన్నారు. అదేవిధంగా వారి కుటుంబానికి రూ. 50 లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాజశేఖర్ భార్య కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఇకనైనా దళితులకు రక్షణ కల్పించకపోతే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రత్యేకంగా కులాంతర వివాహిత రక్షణ చట్టం కోసం నిర్వహించాలని డిమాండ్ చేశారు. హిందూ ధర్మం పేరుతో ప్రతీ రోజు మత విద్వేషాలు రెచ్చగొట్టే కేంద్రమంత్రి బండి సంజయ్ ఎల్లంపల్లిలో ఎర్ర రాజశేఖర్ ను ముస్లింలు, క్రైస్తవులు చంపలేదని అగ్రకుల హిందువులు చంపితే దళితుడు మరణించారని చెప్పారు.142 కుల దురహంకార హత్యల్లో బిజెపి కేవలం ఒకే చోట మాత్రమే స్పందించిందన్నారు. అక్కడ కూడా తమ రాజకీయ లబ్ధి కోసం మత విద్వేషాలు రెచ్చగొట్టడం కోసమే ప్రయత్నం చేసిందని మిగతా 141 కుల దురహంకార హత్యల్లో నిందితుల తరపున బిజెపి నిలబడిందన్నారు. ఫాస్ట్ ట్రాక్కోర్టు ఏర్పాటు చేయాలని సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యుబుగ్గప్ప, కేఎన్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోకట్ చంద్రప్ప, ఎంహెచ్పిఎస్ టౌన్ అధ్యక్షులు మహమ్మద్ సాదిక్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫరత్ హుస్సేన్, పెద్దేముల్ కేవీపీస్ మండల కార్యదర్శి బక్కని రాజు, యాలాల మండలం కేవీపీస్ ఇంచార్జి నెత్తి నర్సిములు, సీఐటీయూ నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాల్పుల కేసులో నిందితుల ఆట కట్టించిన పోలీసులు

**కాల్పులకు తెగపడ్డ పసుమల్ల గూడుల చందు గౌడ్, తూర్పాటి రాములు అరెస్ట్**

**కాల్పులకు ఉపయోగించిన ఎయిర్ గన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**మీడియాకు వివరాలు వెల్లడించిన శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్**

**నిందితులపై హత్యాయత్నం, దోపిడీ కేసులు నమోదు**

**24 గంటల్లో నిందితుల ఆట కట్టించిన పోలీసులను అభినందించిన ఏసీపీ శ్రీకాంత్ గౌడ్**







రాజేంద్రనగర్,నవంబర్ 20 (నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ వద్ద సంచలనం సృష్టించిన కాల్పుల కేసును పోలీసులు చేదించారు. కాల్పుల ఘటన జరిగి 24 గంటలు గడవక ముందే నిందితుల ఆట కట్టించిన పోలీసులు.... వారి వద్ద నుండి హత్యాయత్నం కోసం ఉపయోగించిన ఎయిర్ గన్ తో పాటు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ప్రకటించారు. వివరాల్లోకి వెళితే.... శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వెస్ట్ బెంగాల్ ప్రాంతానికి చెందిన సమీర్ దాస్ బుధవారం సాయంత్రం తమ కుటుంబ సభ్యులను నర్కూడ వద్ద ఆటో ఎక్కించడానికి ప్రయత్నించాడు. నర్కూడ నుండి హైదరాబాద్ కు వెళ్లడానికి వారికి ఆటో మాట్లాడేందుకు ప్రయత్నించిన సమీర్ దాస్.... ఆటో కిరాయి డబ్బులు విషయంలో వాదనకు దిగాడు. అయితే అప్పటికే ఆటోలో కూర్చున్న ఇద్దరు నిందితులు సమీర్ దాస్ తో వాగ్వాదానికి దిగడమే కాకుండా ఎయిర్ గన్ తో కాల్పులకు పాల్పడ్డాడు. ఈ ఘటనలో సమీర్ దాస్ కు బుల్లెట్ గాయమైంది. ఈ ఘటన నర్కూడ గ్రామంలో సంచలనం సృష్టించింది. అయితే బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు.శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ఆదేశాల మేరకు ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి పర్యవేక్షణలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ మరియు ఎస్ఓటి సిబ్బంది, శంషాబాద్ సీసీఎస్ పోలీసులు నిందితుల జాల కోసం జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ మేరకు కాల్పుల ఘటన జరిగి 24 గంటలు గడవక ముందే నిందితుల ఆట కట్టించిన పోలీసులు నిందితుల వద్ద నుండి ఎయిర్ గన్ తో పాటు మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ప్రకటించారు. ఘటన జరిగిన 24 గంటల్లోపే నిందితుల ఆట కట్టించిన పోలీసులను ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ అభినందించారు. నిందితులపై హత్యాయత్నం తో పాటు దోపిడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ప్రకటించారు.

# పైరసీ రాజా ఐ బొమ్మ రవి అరెస్ట్ హీరోనా? నేరస్తుడా?"




ఐ బొమ్మ రవి ఈ పేరు కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో విపరీతంగా వినిపిస్తున్న పేరు. ఐ బొమ్మ, భప్పం వెబ్సైట్ నిర్వాహకుడు ఇమంది రవిని పోలీసులు అరెస్ట్ చేసిన తర్వాత సోషల్ మీడియాలో విపరీతంగా చర్చ నడుస్తోంది. పైరసీ, డాటా చోరీ, కాపీ రైట్ వంటి నేరాలకు రవి పాల్పడినట్టు పోలీసులు చెబుతుండగా, చిత్రంగా అదే సమయంలో ఆయనకు మద్దతుగా సోషల్ మీడియాలో పోస్టులు పెద్ద సంఖ్యలో వస్తున్నాయి. "సపోర్టు రవి, వి సపోర్టు రవి" అంటూ కామెంట్లు పెడుతున్నారు. సినిమా పైరసీని సమర్థించడం లేదని చెబుతూనే, సినిమా టికెట్ రేట్ల అంశాన్ని ప్రస్తావిస్తున్నారు నెటిజన్లు.సినిమా పైరసీ, కాపీరైట్ వంటి నేరాలకు పాల్పడ్డాడని ఇమంది రవిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. ప్రస్తుతం ఆయన పోలీస్ కస్టడీలో ఉన్నారు. సుమారు 21 వేల సినిమాలు పైరసీ చేసి తాను నిర్వహిస్తున్న ఐ బొమ్మ వెబ్సైట్లో వీటిని ఉచితంగా వీక్షించేందుకు అందుబాటులోకి తెచ్చాడు. ఆరేళ్లుగా పలు భాషల సినిమాలు పైరసీ చేసి తన సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులకు చిక్కకుండా వచ్చాడు. ఈ వెబ్సైట్ ద్వారా బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ ప్రమోషన్లు చేస్తూ కోట్లు సంపాదించాడు. గత కొన్ని రోజులుగా పోలీసులకు చిక్కకుండా విదేశాలలో తిరుగుతూ విదేశీ పౌరసత్వం పొందాడు. విదేశాలలో జల్సా గా తిరుగుతూ పోలీసులకే సవాల్ విసిరే పరిస్థితి కి వచ్చాడు. చివరికి హైదరాబాదులో పట్టుబడ్డాడు.చిత్ర పరిశ్రమ నుండి వివిధ ప్రముఖులు స్పందిస్తూ% "నకిలీ విత్తనాలు, నకిలీ మందులు ఎలా హానికరమో, పైరసీ సినిమాలు అదే స్థాయిలో హానికరం. ఉచితంగా సినిమాలు చూస్తున్నామని జనాలు భావిస్తున్నారు. కానీ దాని చాటున వ్యక్తిగత డాటాను వారు సేకరిస్తున్నారు. ఈ విషయం గుర్తించాలి" అని నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు చెప్పారు. "లైట్‌మెన్ నుంచి థియేటర్ బయట వాచ్‌మెన్ వరకు ఎంతోమంది సినీ ఇండస్ట్రీ మీద ఆధారపడి జీవిస్తున్నారు. అలాంటి వారి శ్రమను దోచుకోవడం సరికాదు" అని నటుడు చిరంజీవి అన్నారు.

ఒకప్పుడు సినిమా చూడడానికి మిత్రులతో, ఫ్యామిలీతో కలిసి ఒక ప్రణాళికతో సినిమా హాలుకు వెళ్లి అందరూ కలిసి వీక్షించేవారు. సినిమా కోసం ప్రత్యేక సమయం కేటాయించే వారు. 100 రోజుల సినిమా పండుగ అంటూ పూర్తిగా సినిమా హాల్లోనే చూసే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు కాలం మారిపోయింది. అదే థియేటర్లో నడిచే సినిమా అరచేతిలోని మొబైల్ లొనే చూసే స్థాయికి వచ్చింది. ఒక క్లిక్‌తో కొత్త సినిమాను హెచ్డీ, డిజిటల్ క్లారిటీతో చూసే వెసులుబాటు మారిన కాలంతో పాటు అభివృద్ధి చెందిన టెక్నాలజీ ఈ సౌకర్యాన్ని తీసుకొచ్చింది. సినిమా హాల్లోనే కాకుండా ఇంట్లో టీవీలో, మొబైల్లో చూసే వెసులుబాటు ఓటిటి రూపంలో వచ్చింది. ఈ ఓటిటికి కొంత డబ్బులు చెల్లించాల్సి వస్తుంది. కావున ఉచితంగా చూడాలని భావించి ఓటిటికి కాకుండా ఇలాంటి పైరసీ వెబ్సైట్ల పై ఆధారపడి వీటికి ఆదరణ పెరిగింది. ఉచితంగా చూస్తున్నామనే భావనలో ప్రేక్షకులు ఉండిపోగా, ఇదే అదునుగా పైరసీ చేసిన వారు అక్రమ అర్జన కోసం బెట్టింగ్ ప్రమోషన్లు చేస్తూ కోట్లు గడిస్తున్నారు. ఈ రవి అరెస్టుతో ఇది తేటతెల్లమైంది.

సోషల్ మీడియాలో ఎక్కువ శాతం మంది రవికే మద్దతు తెలుపుతున్నారు. ఎందుకంటే వారి అభిప్రాయం ప్రకారం ఒక రిలీజ్ అయిన సినిమాను హాల్లో చూడాలంటే ఈ రోజుల్లో ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అని చెబుతున్నారు. వేలల్లో సినిమా టికెట్ రేట్లు ఉన్నాయని, ఇంటర్వెల్లో అయ్యే పాప్కాన్, కూల్ డ్రింక్స్ మొదలైన ఖర్చులు విపరీతంగా ఉన్నాయని ప్రేక్షకులు విసుగెత్తిపోయారు. దీంతో రవికి సోషల్ మీడియాలో మద్దతు ఎక్కువగా వినిపిస్తోంది. 'రూ.30 ఉండే పాప్ కార్న్ రూ.700 వరకు అమ్ముతుంటే, సినిమాలు ఏ విధంగా చూసేది' అని ఓ నెటిజన్ తన కామెంట్ రూపలో తన అభిప్రాయం తెలిపాడు. ఇలా చాలా మంది అభిప్రాయం ১ "సినిమా ఎక్కడ చూసామా అన్నది కాదు, సినిమా ఎంత ఖర్చుతో చూసాము అన్నదే!" అనే అంచనాలో తమ మద్దతు తెలుపుతున్నారు.ఒక ప్రేక్షకుడు వెబ్సైట్లో ఒకసారి సినిమా వీక్షించినందుకు ఆ వెబ్సైట్ వ్యూస్ పెరిగి పరోక్షంగా ఆ వెబ్సైట్‌కు మద్దతు ఇచ్చినట్టే అవుతుంది. ఇదే అదునుగా ఆ వెబ్సైట్ నిర్వాహకులు మనకు తెలియకుండానే మన డాటా చోరీతో పాటు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా వీసి సజ్జనార్, పోలీసులు ఈ బెట్టింగ్ యాప్స్ నిషేధించాలని విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ వైపు యువకులు వెళ్లకుండా సజ్జనార్ ఇటీవల సోషల్ మీడియా వేదికగా ఎంతో ప్రచారం చేశారు. తెలుగు రాష్ట్రాలలో అనేక మంది యువకులు ఈ బెట్టింగ్ యాప్స్‌కు బలై ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు చాలానే ఉన్నాయి. ప్రతి గ్రామనికో, మండలానికి కొందరు చొప్పున ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఈ బెట్టింగ్ యాప్స్ వల్ల ఎంతో మంది యువత బలైపోతున్నారు. ఇది వారి కుటుంబాలలో తీరని లోటుగా మిగులుస్తోంది. ఇటీవల సినీ ప్రముఖులు సైతం ఈ బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసి అరెస్టయ్యారు. తెలిసి తెలియక చేశామని నటుడు ప్రకాశ్ రాజ్‌తో పాటు ఇతర నటీనటులు క్షమాపణలు కూడా తెలిపారు. దేశంలో యువత ఓవైపు మాదక ద్రవ్యాలకు బానిసై అనారోగ్యంతో సతమవుతూ ఉంటే మరోవైపు బెట్టింగ్, గేమ్స్ యాప్‌తో ఆర్థికంగా నష్టపోయి ఎన్నో కుటుంబాలు చిద్రమైపోతున్నాయి. ఏదైనా ఉచితంగా లభిస్తుంది అంటే దాని వెనుక ఏదో ఒక ప్రమాదం పొంచి ఉంటుందని గ్రహించాలి.

కొత్త సినిమా ఇంట్లో టీవీ లో కానీ, మొబైల్లో వీక్షించాలంటే ఓటిటినే ఏకైక సురక్షితమైన మార్గం. కొంత ఖర్చుతో కూడుకున్నా కూడా సరైన నాణ్యతతో ఓటిటి ద్వారా చూడడమే ఉత్తమం. ఉచితంగా లభిస్తుంది అని ప్రతి లింక్‌పై క్లిక్ చేస్తూ సినిమా చూడడం అంటే ఏదో ప్రమాదాన్ని కొనితెచ్చుకోవడమే అవుతుంది. ఈ సంఘటనతో సినీ పరిశ్రమ కూడా టికెట్ల రేట్ల విషయమై సమాలోచనలో పడింది. నిర్మాత దిల్ రాజు కూడా దీనిపై స్పందించి, టికెట్ రేట్లపై ఆలోచిస్తామని తెలిపారు. టికెట్ రేట్లు తగ్గించి అందుబాటులోకి వస్తే ఇలాంటి పైరసీ సైట్లు కొంతవరకు నియంత్రించవచ్చు.

**వై.రమేష్.**

# ఐఐఎఫ్ఎల్ మైక్రో ఫైనాన్స్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



నాగిలిగొండ, 21 నవంబర్, (నగర నిజం) :చింతకాని మండలం నాగిలిగొండ ప్రాథమిక పాఠశాలలో ఐఐఎఫ్ఎల్ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ వైరా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రుబీనా బేగం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉపయోగకరమైన విద్యా సామగ్రిని అందజేయడం అభినందనీయమని తెలిపారు. ఈ సేవా కార్యక్రమం కోసం ఐఐఎఫ్ఎల్ సంస్థ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో ఐఐఎఫ్ఎల్ మైక్రో ఫైనాన్స్ సంస్థ డీఎం మీసాల నాగేంద్రబాబు, వైరా బ్రాంచ్ మేనేజర్ కమటం మహేష్, నాగిలిగొండ ప్రాథమిక పాఠశాల హెచ్‌సీ విభాగం ఉపాధ్యాయుడు జమ్ముల సురేష్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఐఐఎఫ్ఎల్ సంస్థ అధికారులు బానోత్ వెంకటేష్, మెరుగు చందు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మద్విన్ ప్రభుత్వ పాఠశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయుడు లేకపోవడంపై టీజేఎస్ఎఫ్ ఆందోళన

విద్యార్థుల సమస్యలపై అధ్యయనం, అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్న నేతలు



**రంగారెడ్డి, నవంబర్ 20 (నగర నిజం): రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మద్విన్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత మూడు నెలలుగా ఫిజిక్స్ సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయుడు లేకపోవడం స్థానిక విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ సమస్యను తెలుసుకున్న తెలంగాణ జాగృతి స్టూడెంట్స్ ఫ్రంట్ (టీజేఎస్ఎఫ్) నాయకులు గురువారం పాఠశాలను సందర్శించారు. టీజేఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బత్తిని రాజ్‌కుమార్ గౌడ్, హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ ఓగోటి శేఖర్, నాయకులు శరత్ గౌడ్, రాజు ఆధ్వర్యంలో బృందం పాఠశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యలను వివరంగా తెలుసుకుంది. నేతలు మాట్లాడుతూ, "మూడు నెలలుగా ఫిజిక్స్ టీచర్ లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతోంది. ఈ విషయాన్ని తక్షణమే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తాం," అని తెలిపారు. సందర్శనలో భాగంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, పాఠశాల వాతావరణం, బోధన పరిస్థితులను పరిశీలించారు. అలాగే రంగారెడ్డి జిల్లాలోని మరిన్ని ప్రభుత్వ పాఠశాలలను కూడా పరిశీలించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది.**

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# సాంకేతికతనే ప్రగతికి పునాది



దిల్‌సుఖ్‌నగర్, 20 నవంబర్, (నగర నిజం) :దిల్‌సుఖ్‌నగర్ శాఖ శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిడ్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్‌డిఓ శాస్త్రవేత్త ఎం వెంకట్ నరేష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు నాసా ప్రాజెక్టుల్లో పాల్గొనడం వల్ల విజ్ఞానానికి సంబంధించిన అంశాలపై ఆసక్తి పెరుగుతుందని చెప్పారు. టెక్నాలజీ పట్ల అవగాహన పెంపొందించుకొని తమలోని ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయిలో ప్రయోగాలు చేసే అవకాశాలు విద్యార్థులకు లభిస్తాయని సూచించారు.ఏజీఎం సతీష్ ,ఆర్.ఐ.వెంకట్ రెడ్డి పాల్గొని విద్యార్థులను వైజ్ఞానిక రంగంలో ముందుకు సాగాలని ప్రేరేపించారు. నాసా మెంటర్ ప్రణీత్ దేశ్పాండే మాట్లాడుతూ భావితరాల్లో స్పేస్ సైన్స్ రీసెర్చ్ వంటి ఉన్నత రంగాల్లో పట్టు సాధించి అంతరిక్షంలో ఇంకా తెలియని విషయాలను కనుగొనే సామర్థ్యం విద్యార్థుల్లో ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత సంస్థలను నిర్మించి ఎన్నరికో ఉపాధి కలిగించే స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి ప్రవీణ్ కుమార్, డీన్ కే.సునీల్ రెడ్డి, నాసా మెంటర్ ప్రణీత్ దేశ్పాండే, నాసా ఇంచార్జ్ టి.మహేందర్ రెడ్డి, ఏవో మల్లేష్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యతోపాటు శాస్త్ర సాంకేతిక అవగాహన అవసరం

వనస్థలిపురం, 20 నవంబర్, (నగర నిజం) :విద్యార్థులు పాఠశాల విద్యతో పాటు శాస్త్ర సాంకేతిక అంశాలపై పట్టు సాధిస్తే సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగగలరని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శిరీష తెలిపారు. వనస్థలిపురంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం నిర్వహించిన నాసా స్పేస్ సెటిల్ మెంట్ కాంటెస్ట్ విజేతలకు నాసా కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలతోపాటు సామాజిక అంశాలు, టెక్నాలజీ రంగంలో జరుగుతున్న మార్పులపై అవగాహన కల్పించడం అవసరమన్నారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన అంతరిక్ష నమూనాలను పరిశీలించి అభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏ.జి.ఎం. టి. సతీష్, ఆర్.ఐ. వెంకట్ రెడ్డి, జోనల్ కో ఆర్డినేటర్ జితేందర్, పాఠశాల ప్రిన్సిపల్



శ్రీనివాస్, డీన్ మహేష్, ఏవో మల్లేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ జ్యోతి, ఐపిఎల్ ఇంచార్జ్ శ్రీనివాస్, టెన్త్ క్లాస్ ఇంచార్జ్ రమేష్, నాసా ఇంచార్జ్ కాసిం ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో గైనిక్ అవగాహన



వనస్థలిపురం, 20 నవంబర్, (నగర నిజం) :శ్రీ చైతన్య పాఠశాల వనస్థలిపురం శాఖలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఫిట్ ఇండియా మువ్మెంట్ ని కొనసాగిస్తూ విద్యార్థినిలకు గైనిక్ సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శిరీష ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఆమె మాట్లాడుతూ బాలికలు మహిళలకు గైనిక్ సమస్యలు సాధారణమే అయినప్పటికీ వాటిని ముందుగా గుర్తించడం ఆరోగ్య సంరక్షణలో ఎంతో కీలకం అని తెలిపారు. ఇలాంటి విషయాలు మాట్లాడడం కొంత సంకోచంగా అనిపించినా అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యం. అర్ధవార్షిక వార్షిక పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. హార్మోన్ల అసమతుల్యతలను తెలుసుకొని సరైన పోషకాహారం తీసుకోవడం అత్యవసరమని చెప్పారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే అనారోగ్యానికి దారి తీసే సమస్యలను నివారించుకోవచ్చని సూచించారు.విద్యార్థినిలలో కనిపించే సమస్యలు ప్రస్తుత జీవనశైలి కారణంగా పెరుగుతున్న అనారోగ్య పరిస్థితులు వాటి నివారణకు తీసుకోవాల్సిన ఆహారపు అలవాట్ల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల దిల్ సుఖ్ నగర్ జోన్ ఏజిఎంటీ సతీష్ ఆర్ ఐ వెంకట్ రెడ్డి జోనల్ కోఆర్డినేటర్ జితేందర్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ డీన్ మహేష్ ఏవో మల్లేష్ సి బ్యాచ్ ఇంచార్జ్ జ్యోతి ఐపిఎల్ ఇంచార్జ్ శ్రీనివాస్ టెన్త్ క్లాస్ ఇంచార్జ్ రమేష్ విద్యార్థినిలు మహిళా ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

# Gynec Health Awareness Program at Sri Chaitanya School, Vanasthalipuram

Vanasthalipuram, 20 November (NN Digtal):As part of the Smart Living Program and Fit India Movement, Sri Chaitanya School, Vanasthalipuram branch, organized a gynec health awareness session for girl students. Renowned gynecologist Dr. Shireesha** participated in the program and addressed the students.

She stated that gynecological issues among girls and women are quite common, but identifying them early is crucial for maintaining good health. Though discussing such topics may feel uncomfortable, awareness is extremely important, she said. She emphasized the need for **half-yearly and annual health checkups**. She also advised students to understand hormonal imbalances and maintain a proper nutritious diet. Taking preventive measures can help avoid potential health issues, she added.Dr.



Shireesha explained in detail the common health problems seen among girl students, the impact of current lifestyle and food habits, and the type of nutritional care needed to stay healthy.The program was attended by Sri Chaitanya School Dilsukhnagar Zone AGM Satish, RI Venkat Reddy, Zonal Coordinator Jitender, School Principal Srinivas, Dean Mahesh, AO Mallesh, C-Batch In-charge Jyothi, IPL In-charge Srinivas, Tenth Class In-charge Ramesh, girl students, and women teachers.

# Importance of Science and Technology Along with Education



Vanastalipuram, 20 November (NN Digtal): Students should gain knowledge not only in academics but also in science and technology to achieve higher positions in society, said renowned gynecologist **Dr. Shireesha**. She participated as the chief guest at the **NASA Space Settlement Contest** award ceremony held at Sri Chaitanya School, Vanastalipuram, on Thursday and presented NASA kits to the winners.Speaking on the occasion, Dr. Shireesha said that along with regular subjects, creating awareness among students about social issues and the rapid changes in technology will greatly help them in the future. She also appreciated the space models displayed by the students.

Sri Chaitanya School Dilsukhnagar Zone AGM **T. Satish**, RI **Venkat Reddy**, Zonal Coordinator **Jitender**, Principal **Srinivas**, Dean **Mahesh**, AO **Mallesh**, C-Batch Incharge **Jyothi**, IPL Incharge **Srinivas**, Tenth Class Incharge **Ramesh**, NASA Incharge **Kasim**, teaching staff, parents, and students participated in the program.

# Technology Is the Foundation of Progress



Vanastalipuram, 20 November (NN Digtal): A NASA Kids distribution program was held at Sri Chaitanya School, Dil Sukh Nagar branch. DRDO Scientist M. Venkat Naresh attended the event as the chief guest. Speaking on this occasion, he said that participation of students in NASA projects right from school level increases their interest in scientific subjects. He stated that this helps them develop technological awareness, bring out their hidden talents, and move forward to achieve excellence in various scientific experiments.
AGM. Satish RI. Venkat Reddy encouraged the students to progress in the field of science. NASA mentor Praneeth Deshpande, in his address, stated that students have the potential to excel in high–level fields such as space science research and discover many unexplored mysteries of the universe. He said that in the future, students can establish great institutions and provide employment to many, thus achieving high standards in their lives.
School Principal G. Praveen Kumar, Dean K. Sunil Reddy, NASA mentor Praneeth Deshpande, NASA in-charge Mahender Reddy, AO Mallesh, teaching staff, and parents participated and made the event a success.

NN
NEWS
నగరనిజం